# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 23 నవంబర్ 2023 పేజీలు 8




# సాఫీగా ఎన్నికల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు





### జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

### వీ.సీ ద్వారా ఏర్పాట్లను సమీక్షించిన ఈ.సీ.ఐ. సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్

నిజామాబాద్, నవంబర్ 22 (సూర్య న్యూస్)జిల్లాలో శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం (ఈ.సీ.ఐ) సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ నిర్వహణ కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా జిల్లాల వారీగా కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేశామని, ఓటింగ్ వివరాలతో కూడిన స్లిప్పులను సైతం ఇప్పటికే జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో సగటున 74 శాతం పంపిణీ పూర్తి చేశామని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. పోలింగ్ నిర్వహణ కోసం ఈవీఎం బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, టెండర్ బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తయ్యిందని, కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్ల బృందాలు జిల్లాకు చేరుకున్నారని తెలిపారు. 80 ఏళ్ళు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులు కలుపుకుని మొత్తం 2418 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు అర్హులుగా గుర్తించామని, వారి ఇళ్ల వద్దకే వెళ్లి వారి ఓటును స్వీకరించేందుకు వీలుగా ప్రత్యేక పోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈ నెల 23, 24, 25 తేదీలలో ఈ బృందాలు ఓట్ ఫ్రమ్ హోమ్ ప్రక్రియ చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామని, ఈ.సీ నిబంధనలకు అనుగుణంగా పూర్తి గోప్యత పాటిస్తూ ఓటు సేకరణ జరిపేలా గట్టి చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఇప్పటికే రెండు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి పోలింగ్ విధులపై పూర్తి అవగాహన కల్పించామన్నారు. శిక్షణ కేంద్రాల వద్దే ఫెసిలిటేషన్ సెంటర్ లను నెలకొల్పి పోలింగ్ విధుల్లో నియమించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలీసులు సహా ఇతర ఎన్నికల విధుల్లో నియమించబడిన సిబ్బంది కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను ఈ.సీ దృష్టికి తెచ్చేందుకు వీలుగా అందుబాటులోకి తెచ్చిన సీ.విజిల్ యాప్ గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ఆ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాల్సిందిగా ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు తదితర వాటి కోసం వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ గడువులోపు అనుమతులు జారీ చేస్తున్నామని అన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం రిసీవింగ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను నెలకొల్పి పక్కాగా ఏర్పాట్లు చేశామని, జిల్లాకు కేటాయించబడిన జనరల్ అబ్జర్వర్లు ఇప్పటికే ఈ కేంద్రాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. కాగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా ఈ.సీ.ఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, సీ.పీ.ఓ బాబురావు, ఎన్.ఐ.సి అధికారి రవికుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రశాంత్, ఎన్నికల విభాగం సిబ్బంది పవన్, సాత్విక్, శ్రీనివాస్, రషీద్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటా







### అర్బన్ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్, నవంబర్22(సూర్య న్యూస్) నిజామాబాద్ నగరం లోని 40 వ డివిజన్ లో బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ మీ కుటుంబ సభ్యుడిగా, మీ ఇంట్లో ఒకరిగా మీ ముందుకు వస్తున్నాను అన్నారు కేంద్రంలో మోదీ ప్రభుత్వం కుల, మత, బేధాలు లేకుండా సబ్కా సత్ సబ్కా వికాస్ అనే నినాదం తో ముందుకు సాగుతున్నారని అన్నారు త్రిబుల్ తలాక్ మైనార్టీ సోదరిమనులకు ఒక వరం అన్నారు కరోనా సమయం లో నగరంలో ఎంతో మంది మైనార్టీ లకు ముద్ర లోన్ మరియు స్ట్రీట్ విండర్ లోన్ ద్వారా ఉపాధి కల్పించం అన్నారు మైనార్టీ లకు బీజేపీ పెద్దపిటా వేసింది అన్నారు బీసీ ముఖ్యమంత్రి బీజేపీ నినాదం అన్నారు, %ాజ% వర్గీకరణ తో మాదిగ సోదరులకు న్యాయం జరుగుతుంది అన్నారు ఇలా అన్ని వర్గాల ప్రజలకు బీజేపీ భరోసా కల్పిస్తుంది అన్నారు సబ్బండ వర్గాల అభ్యునాతే బీజేపీ లక్ష్యం అన్నారు అట్టడుగు వర్గాల వరకు బీజేపీ పథకాలు అందుతున్నాయి

మిగతా 2వ పేజీ లో...

# నేను లోకల్ లో వుంటూ ప్రజలకు అందుబాటులో వుంటా-కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ...





నిజామాబాద్, నవంబర్22(సూర్య న్యూస్) నేను లోకల్ లో వుంటూ ప్రజలకు అందుబాటులో వుంటానని షబ్బీర్ అలీ అన్నారు.బుధవారం నిజామాబాద్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అర్బన్ అభ్యర్థి మాజీ మంత్రి షబ్బీర్ అలీ వర్ని చౌరస్తా ఇంద్రాపూర్ కాలనీ లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూప్రజల బలహీనతలతో ఆడుకునే అలవాటు బిఆర్ఎస్ పార్టీకి అయింది.ఉద్యమంలో యువకుల ను రెచ్చగొట్టి వారి ప్రాణాలు బలి తీసుకున్నారు.కాని లబ్ధిమాత్రం కేసిఆర్ కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు పొందారు పోరాటాలతో వచ్చిన తెలంగాణ లో కెసిఆర్ కుటుంబం రాజబోగాలు ఏలుతుంది.వారి ఎమ్మెల్యే పట్టణంలోని వనురులన్నీ దొచేసి ప్రజలను పట్టించుకోకుండా భూ బకాసురుడిలా పేదల భూములు లాక్కుంటున్నాడు కమిషన్లు వచ్చే పనులు తప్ప పేదలకు ఉపయోగపడే పనులు మాత్రం చేయడు.నిజామాబాద్ పట్టణం అభివృద్ధిలో 15 సంవత్సరాలు వెనక వెళ్లిపోయింది.పట్టణంలో ఎక్కడ చూసినా శాశ్వత అభివృద్ధి జరగలేదు.పేదలను పేదలుగానే ఉంచి వారికి పెన్షన్లు ఇచ్చి వారిని దాంతోనే సంతృప్తి పరిచారు.పెన్షన్ ఈ చేతితో ఇచ్చి నిత్యవసరాల సరుకుల ధరలు పెంచి వంటగ్యాస్ ధర 1200 చేసి లూటీ చేశారు.వారికి శాశ్వతంగా వారి ఆర్థిక పరిస్థితులు పెరిగే ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు విద్యా ఉద్యోగ ఉపాధి. పరిశ్రమలు తీసుకురాలేదు.కాంగ్రేస్ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలతో ఇంటింటికి పోతామని తెలిపారు.బిఆర్ఎస్ తన 10 సంవత్సరాల పాలనలో ఒక్క ఇళ్లు కట్టించి ఇవ్వలేదని కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన ఇండ్లు మాత్రమే వున్నాయని అన్నారు.తమ పార్టీ ఆరు గ్యారెంటి హామీలే కాకుండా ప్రజలకు ఉపయోగపడే మెనిపెస్టు, బిసీ డిక్లరేషన్ మైనార్టీ డిక్లరేషన్. మహిళా డిక్లరేషన్. దళిత గిరిజన డిక్లరేషన్ తో ముందుకు పోతామని అన్నారు

# అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటా



అన్నారు నగరంలో రాబోయే రోజుల్లో బీసీ, %ూజ%, మైనార్టీ, %ూజ% వర్గాల కు సమాన న్యాయం చేస్తామని అన్నారు ఒక్క సారి బీజేపీ కి అవకాశం ఇచ్చి నగరంలో కమలం గుర్తు కు ఓటేసి ప్రజలు భారీ మెజార్టీ తో నన్ను అర్బన్ నియోజకవర్గం నుంచి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా అడుగడుగునా ప్రజలు సూర్యనారాయణ గారికి నీరజనం పలికారు ఈ కార్యక్రమం లో 40 వ డివిజన్ నాయకులు కోలవి అనిల్ కుమార్, ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,అసంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం,డివిజన్ నాయకులు సంజీవ్,విష్ణు, శశాంక్,రమేష్ పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## కామారెడ్డిలో రేవంత్ రెడ్డి గెలుపు ఖరారు

### -టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పున్న కైలాస్ నేత



కామారెడ్డి, నవంబర్ 21, సూర్య కామారెడ్డి, నియోజకవర్గంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి గెలుపు ఖరారైందని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పున్న కైలాస్ నేత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కైలాస్ నేత మాట్లాడుతూ.. కామారెడ్డి ఎన్నిక తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేదన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో తాము తిరుగుతుంటే రేవంత్ రెడ్డికే ఓటు వేస్తామని ప్రజలు చెప్తున్నారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే సీఎం కేసీఆర్ స్పందించలేదన్నారు. మాటలతో వంచించే దుర్మార్గపు పాలనకు అంతం పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రైతులకు లాభం జరగలేదని, 9 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రెండుసార్లు అధికారం ఇస్తే అప్పుల తెలంగాణను చేశారన్నారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చేయలేదని, పరీక్ష పత్రాలు లీకేజీ చేస్తూ నిరుద్యోగుల చావుకు కారణమయ్యారన్నారు. ధరణి పేరుతో దోచుకున్నారన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 8 స్థానాలు కాంగ్రెస్ కైవసం కాబోతున్నాయన్నారు. 50 వేల మెజారిటీతో రేవంత్ రెడ్డి గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ సెక్రటరీ రజాక్, శివకుమార్, సతీష్ కుమార్, ప్రసాద్ గౌడ్, శివశంకర్ గౌడ్, నిఖిల్ చారి తదితరులు పాల్గొన్నారు

## నామ్ దేవ్ వాడలో ప్రచారం నిర్వహించిన,బి ఆర్ ఎస్ నాయకులు బొందుగల రవి....



ఇందూరు, నవంబర్ 22 (సూర్యా న్యూస్)నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేస్తున్న బి ఆర్ ఎస్ అభ్యర్థి బిగాల గణేష్ గుప్తా కు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు బొందుగుల రవి ఆధ్వర్యంలో బుధవారం నాందేవ్ వాడాలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.బిగాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రవి వెంట,అరవపల్లి పురుషోత్తం మాదాని శ్రీధర్ ,పాల్గొన్నారు,

,

# 21వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆర్.ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాల ..





ఇందూర్,నవంబర్22(సూర్య న్యూస్)బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్.ఆర్.ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్మ హేష్ బిగాల ఎల్లమ్మగుట్ట లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి గణేష్ బిగాల ని గెలిపించి అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి దండు నీతు కిరణ్ , కార్పొరేటర్ శ్రీమతి పంచరెడ్డి నర్సుబాయి సూరి,బి.ఆర్.ఎస్ నాయకులు నాయిని సుజన్,నాయిని అరుణ,యెండల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# 23 , 6వ డివిజన్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల





నిజామాబాద్, నవంబర్ 22 (సూర్య న్యూస్)బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల 23 మరియు 6వ డివిజన్ లలో ని పద్మ నగర్,హనుమాన్ నగర్, వినాయక్ నగర్ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుకి ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.నిజామాబాద్ నగర అభివృద్ధి మీ ముందే కళ్ళ ముందే ఉందని,ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదర్శనీయమైన పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించమన్నారు. నిజామాబాద్ నగరం లో శాంతి యుత వాతావరణం కల్పన కు మొదటి ప్రాధాన్యతనిచ్చామన్నారు. తద్వారా ప్రముఖ కంపెనీలు నిజామాబాద్ నగరానికి వచ్చాయి.ఐటి హాబ్ నిజామాబాద్ నగరానికి మణి హారంగా మారి, స్థానిక యువతకు సాఫ్ట్ వేర్ కొలువులు అందించమన్నారు. ఎల్లమ్మగుట్ట రైల్వే కమాన్ వద్ద %=ఖదీ% నిర్మాణం చేసి నగర ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీర్చామన్నారు.అధునిక సదుపాయాలతో వైకుంతదామలు నిర్మాణం చేసి అందుబాటులో కి తెచ్చామన్నారు.

మీరు మరొకసారి కారు గుర్తుకి ఓటు వేసి దీవిస్తే నిజామాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేయడం తో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం ,కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, ఉమారని శ్రీనివాస్,బి.ఆర్.ఎస్ నాయకులు గుజేటి వెంకట నర్సయ్య, పాల్తీ రవి కుమార్, కులచారి సంతోష్,పుట్ట రాజేష్, చిన్నం గారి గంగారెడ్డి, పాక సురేష్,రమన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి అరీఫ్ బాబా ప్రచారం

కామారెడ్డి, నవంబర్ 22, సూర్య :కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణలో గల రాశి వనం లో మార్నింగ్ వాకింగ్ లో భాగంగా బుధవారం ఆర్పీఐ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎండి ఆరిఫ్ బాబా (అంగడి బాబా ) రాశి వనం మార్నింగ్ వాక్ కి వచ్చిన 200 మంది ఓటర్లతో కలిసి వారితో ముచ్చటించి వారికీ గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేసి బారీ మెజారిటీతో తనను గెలిపించాలని అభ్యర్తించారు. ఈ సందర్భంగా వారు తప్పకుండా గెలిపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఐ కార్యకర్తలు మొహమ్మద్ అధిల్, జహంగీర్ భాయ్, సమీర్, ఇంత్యాజ్, అరుణ్ ఖాన్, గఫర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఆర్ ఫౌండేషన్ సుభాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కేసిఆర్ సేవాదళం జిల్లా మండల అధ్యక్షులు



సూర్య మేజర్ న్యూస్ మాచారెడ్డి ఎస్ ఆర్ ఫౌండేషన్ సుభాష్ రెడ్డిని బుధవారం కేసీఆర్ సేవాదళం జిల్లా మండల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కెసిఆర్ పోటీ చేస్తుండడంతో నియోజకవర్గంలో రాజకీయ అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షులు షేక్ ఇలియాస్ సోషల్ మీడియా కన్వీనర్ మోసిన్ జిల్లా జనరల్ సెక్రెటరీ మల్కాపురం నరేందర్ రెడ్డి మాచారెడ్డి మండల అధ్యక్షుడు కర్రోళ్ల శేఖర్ గౌడ్ పాల్వంచ అధ్యక్షులు అహ్మద్ బేబీపేట అధ్యక్షులు రంజిత్ దోమకొండ అధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నా

## బి ఆర్ ఎస్ బోర్గం అధ్యక్షుని ఆధ్వర్యంలో సంజీవరెడ్డి నగర్ కాలనీ లో గడప గడప కు ప్రచారం.



ఇందూర్ ,నవంబర్ 22(సూర్య న్యూస్)నిజామాబాదు రూరల్ నియోజకవర్గం మోపాల్ మండలం బోర్గం గ్రామం సంజీవ రెడ్డి నగర్ కాలనీ లో బి అర్ ఎస్ గ్రామ అధ్యక్షులు ఈగ నర్సారెడ్డి ఆధ్వర్యంలో గడప గడప కు ప్రచారము చేశారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులు మరియు మ్యానిపేప్టో గురించి వివరిస్తూ కారు గుర్తు కు ఓటు వేసి రూరల్ ఎం ఎల్ ఏ బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించాలని ప్రచారం చేశారు. అలాగే గ్రామానికి సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణ లక్ష్మి, బీసీ బందు, దళిత బంధు, మైనార్టీ బందు వంటి లబ్ధిదారులు తప్పకుండ కారు గుర్తు కు ఓటు వేస్తా మని అన్నారని గ్రామ అధ్యక్షులు నర్సారెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమం లో ఈగ శ్రీనివాస్ రెడ్డి, బంటు దాస్,పల్లె శ్రీనివాస్, ఫోతన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి మంజుల ఇంటింటి ప్రచారం..



రాజంపేట నవంబర్ 21 సూర్య న్యూస్ ఎల్లారెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి మదన్ మోహన్ రావు తరపున సర్పంచ్ వినోద్ కుమార్ అద్వార్యం లో కాంగ్రెస్ పార్టీ మెనిపోస్ట్ వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్ సతీమణి మంజుల రాజంపేట మండలము గుండారం నడిమి తండ ఇంటింటికి తిరిగి వివరించి ప్రచారం చేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ మెగవత్ బసంత. మాజీ ఎంపిటిసి శ్రీనివాస్. ఉప సర్పంచ్ శేర్ సింగ్. గ్రామ అధ్యక్షుడు. భీమరి శ్యామయ్య. సాయ గౌడ్. శ్రీనివాస్ , రాజేశ్వర్ గౌడ్ శ్రీధర్ రెడ్డి, శేఖర్ శ్రీనివాస్ గౌడ్ మోహన్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు

# కంజారా బీజేపీ నుండి బి అర్ ఎస్ లోకి యూత్ సభ్యులు చేరిక.



ఇందూర్,నవంబర్22(సూర్య న్యూస్)నిజామాబాదు రూరల్ నియోజకవర్గం మోపాల్ మండలం కాంజర్ గ్రామానికి చెందిన బీజేపీ యూత్ అధ్యక్షుడి తో సహా 40 మంది యూత్ సభ్యులు నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి, ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులకు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. చేరికల సందర్భంగా యూత్ అధ్యక్షులు కిరణ్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం పథకాలు, అభివృద్ధి ని చూసి పార్టీ లోకి చేరుతున్నట్లు తెలిపారు. అలాగే రూరల్ ఎం ఎల్ ఏ బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామని అన్నారు. నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి మాట్లాడుతూ యువత కెసిఆర్ మరియు బాజిరెడ్డి అభివృద్ధి పనులను చూసి బి అర్ ఎస్ పార్టీ లోకి రావడం సంతోష కరమైన విషయం అని అన్నారు. యువత కెసిఆర్ మ్యానిపెప్టో ను ప్రజలలోకి తీసుకెళ్లి కారు గుర్తు కు ఓటు వేసి బాజిరెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. దర్పల్లి జడ్పీటీసీ మాట్లాడుతూ కష్ట పడి బాజిరెడ్డి ని గెలిపించు కోవాలని అలాగే కెసిఆర్ ప్రభుత్వం చేసినా పనులను ప్రజల లోకి తీసికెళ్లి బి అర్ ఎస్ పార్టీ ని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బి అర్ ఎస్ యువ నాయకుడు సయ్యద్ నాభి మరియు పార్టీ లో చేరిన యూత్ సభ్యులు నంద కిషోర్, క్రాంతి, వంశీ ముదిరాజ్, షేక్ వహీద్, మహేష్, అజ్జు, గోపి, రన్వీర్, వంశీ, ప్రేమ్, శ్రీ రామ్, శ్రీకర్, ఆశిష్, అరుణ్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో పలువురు చేరిక

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 22 (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి సతీమణి మంజులారెడ్డి సమక్షంలో బీర్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు చందు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ యువకులు, మహిళలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంజులరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరిజనవాడకు చెందిన యువకులు మహిళలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంజులా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బడుగు బలహీన వర్గాలు, దళితుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. పార్టీలో చేరిన వారంతా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుంది కాబట్టి ప్రతి కార్యకర్త కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాల గురించి ఓటర్లకు వివరించి వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. పార్టీ లో



చేరిన వారిలో నల్జేరు విట్టల్, మెంట మధు, సాయిలు, రాములు, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సానిపు గంగారం, బసవరాజ్ పటేల్, చందు, యమ రాములు, కృష్ణారెడ్డి, క్యకప్ప, మురలీకృష్ణ, భాస్కర్, మేకల రాహుల్, రషీద్, కిషన్ తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాలును పర్యవేక్షించిన ఎన్నికల అధికారి

రాజంపేట నవంబర్ 22 సూర్య న్యూస్రాజంపేట మండలంలో శివాయ పల్లి గ్రామంలో సమస్య ఆత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు అధికారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి బావయ్య, అధికారులు పాల్గొన్నారు.



# కళ్యాణం కమనీయం....





భీమ్‌గల్ , నవంబర్ 22 ( సూర్య న్యూస్ )శ్రీ నింబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పై కార్తీక మాస బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ నెల 18 నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహుని కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. కల్యాణమహోత్సవానికి ముందు రోజు ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉదయం శ్రీ లక్ష్మీ నరసింహుని గర్భాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ విధిలో మొదటి దైన కలశపూజ, విశ్వక్షేన పూజ నిర్వహించి శ్రీ లక్ష్మీ నరసింహునికి రక్షా బంధనం గావించారు. మంత్ర సంస్కార మోనర్చిన యజ్ఞో పవిత ధారణ గావించారు. నరసింహుని పాద చిహ్నం గల శఠ గోపమునకు ప్రత ద్విష్ణ మంత్రముచే పాద ప్రక్షాళన గావించారు. స్నానమోనరించి, గోత్ర ప్రవరలను ఉచ్చారణ జేశారు. పాలు, తేనే కలిపిన మధు పర్కమును స్వామి వారికి తాగించారు. కన్యాదానంలో భాగంగా శ్రీ లక్ష్మీ నృసింహుని దోసిలి పై లక్ష్మీ దేవియొక్క దోసిలి నుంచి మను భావనచే అర్చకులు తమ తమ దోసిలిలో కన్యామ్ కనక సంపన్నం అనే శ్లోకాలు పటిస్తూ సంతత ధార జలముచే స్వామి వారికి అమ్మవారిని కన్యాదానం చేశారు. శ్రీ నృసింహుని అమ్మవారిని ఒకరికి ఒకరు ఎదురుగా స్వస్తిక చిహ్నం గల కల్యాణ పీఠలపై కూర్చుండ బెట్టి ఇరువురి మధ్య తెర ఉంచి మంగళ వాయిద్యములు మ్రోగు తుండగా తదేవ లగ్నం సుదీనం తదేవ మొదలగు వివాహ మంగళాష్టకములను పటించారు. ఆయన పాదములైన శఠగోపముపై ముత్యాలతో కూడిన తలంబ్రాలు సమర్పించారు. తదుపరి అఘంరా చక్షు అనే మంత్రము చే శ్రీ లక్ష్మీ దేవి, స్వామి వారు ఒకరినొకరు చూసుకోవడం జరిగింది. ధ్రువంతే రాజా అను మంత్రముచే స్వామి శఠగోపముపై జీలకర్ర, బెల్లం కలిపిన ముద్దను సమర్పించారు. పసుపు పచ్చని కల్యాణ పట్టు వస్త్రాలు, పూల బాసింగాలతో బంగారు బాసింగాలను చేర్చి మంగళ వాయిద్యాలు మొగుతుండగా మాంగళ్య తంతు నానేన అను శ్లోకమును వేద పండితులు పఠించుచుండగా శ్రీ నృసింహుల వారు తన దేవేరియైన అమ్మవారి మెడలో మంగళసూత్రం కట్టారు.కొండపై జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహుల కల్యాణ మహోత్సవం తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తజనం తరలివచ్చారు. కళ్యాణం తిలకించిన భక్తులకు ప్రసాద అక్షింతలు అర్చకులు ఇచ్చారు. కళ్యాణం అనంతరం స్థాలీపాక హోమం అర్చకులు నిర్వహించారు

## నివాసం లేని నిరుపేదలకు ప్రాధాన్యతనిస్తా.. విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తా.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా..నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చి దిద్దుతా..

### బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి.



ఆర్మూర్, నవంబర్ 22 (సూర్య న్యూస్): ఆర్మూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అతి సుందరంగా తీర్చి దిద్దుతానని బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి అన్నారు. నివాసం లేని నిరుపేదలకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో గల ఆయన నివాసంలో 'సూర్య' ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. వ్యాపార జీవితంలో బిజీగా గడుపుతున్న నాకు సేవ చేయాలని ఆలోచన రావడంతో రాజకీయాల వైపు దృష్టి సారించాలని చెప్పారు. నిత్యం నిరుపేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగే ఆలోచన నాదన్నారు. ఇందు విషయమే ముందుగా నియోజకవర్గంలో నిలువ నీడలేని అభాగ్యుల కోసం ప్రత్యేక నిధులు తీసుకువచ్చి ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణాలు చేపట్టిస్తానని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆశ చూపి మోసం చేసిందన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరికి ఇండ్లు కేటాయించకపోవడం సూచనయమని అన్నారు. అందుకే నివాసం లేని అర్హులైన నిరుపేదల కల సాకారం చేస్తానని భరోసా కల్పించారు. రాష్ట్ర జాతీయ స్థాయి ఉన్నతమైన పదవుల్లో ఉన్న నాయకుల ద్వారా ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న ప్రధాన సమస్యలైన మరుగు దొడ్లు, పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణం చేపడతానన్నారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని చెప్పారు. అంతేకాకుండా ఇప్పటికే రాకేష్ రెడ్డి ట్రస్ట్ ద్వారా ఒక్క రూపాయికే కార్పొరేట్ వైద్యం అందిస్తున్నాననీ, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉన్నామని అన్నారు.దీనిని నియోజకవర్గ స్థాయిలో కూడా ప్రారంభిస్తానని స్పష్టం చేశారు. కార్పొరేట్ వైద్యానికి నోచుకోలేని నిరు పేదలకు ఇలాంటి సౌకర్యాలు అందించే విధంగా చూస్తానని తెలిపారు. గత పది సంవత్సరాలుగా అధికార పార్టీ ఎమ్మెల్యే కబంధ హస్తాల్లో నియోజకవర్గ ప్రజలు బంది అయ్యారని ఆరోపించారు. ప్రజలకు మేలు చేయాల్సింది పోయి వారి రక్తాన్ని తాగే బకాసురుడిగా మిగిలాడని విమర్శించారు. ఆర్మూర్ ప్రాంతంలో రౌడీయిజాన్ని పెంచి పోషించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను గెలిస్తే ఇక వారి ఆటలు సాగకుండా కూకటివేళ్లతో పీకేస్తానని హెచ్చరించారు. ఆర్మూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఏది ఏమైనప్పటికీ ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నందున బిజెపి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## పార్టీలకు దీటుగా ప్రచారం నిర్వహించిన ఇండిపెండెంట్ అభ్యర్థి పండగంటి రాము....



ఇందూరు ,నవంబర్ 22 (సూర్య న్యూస్)నిజామాబాద్ అర్బన్ నుండి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్న విద్యావేత్త, సామాజిక కార్యకర్త పడగంటి రాము బుధవారం నీలకంఠ నగర్ లో ఇంటింటిప్రచారం నిర్వహించారు .తనకు ఓటు ఎందుకు వేయాలో వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఓటు ను వినియోగించుకోవాలని ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ పార్టీలకు అతీతంగా ప్రచారం నిర్వహించారు,ప్రచారంలో ప్రజలు ఎంతగానో ఆదరిస్తూ ప్రతి ఒక్కరూ తనకు మద్దతు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఇతని వెంట కట్ట సతీష్ కుమార్, కట్టా అర్చన ,భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. .

# అడుగడుగున బాజిరెడ్డికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు.





### జోరు జోరుగా సాగుతున్న ప్రచారం... వారు వన్ సైడే అంటున్న ప్రజానికం...

### కాంగ్రెస్, బిజెపి, నాయకుల జూటా మాటలు నమ్మవద్దు

నిజామాబాద్, నవంబర్ 22 (సూర్యా న్యూస్)డిచ్ పల్లి మండలం ధర్మారం గ్రామంలో, అలాగే నిజామాబాద్ రూరల్ మండలంలోని గ్రామాలు,గుండారం,మల్కాపూర్, జలాల్పూర్ పాల్దా, తిర్మన్ పల్లి,కొండూర్,శాంతి నగర్,శ్రీనగర్కాలూర్, శాస్త్రి నగర్, రామ్ నగర్, సారంగపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచార భాగంలో పాల్గొన్నారు అడుగడుగునా ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గారికి బ్రహ్మ రథం పట్టారు ప్రజలు, మంగళ హారతులతో డప్పుల సప్పుడుతో బోనమెత్తి ఘన స్వాగతం పలికిన గ్రామ గ్రామాన ప్రజలు. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ గారిని బాజిరెడ్డి గోవర్ధన్ గారిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ముక్తకంఠంతో తెలిపిన నిజామాబాద్ రూరల్ మండలం ప్రజలు... నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో జోరుగా సాగుతున్నది. రూరల్ నియోజకవర్గంలో గులాబీ శ్రేణులు ఇంటింటికెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రజలతో మమేకమవుతూ గెలుపే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు. ఊరూరా తిరుగుతూ బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధిని, అమలు చేస్తున్న పథకాలను వివరిస్తున్నారు.10 సంవత్సరాల్లో చేసిన ప్రగతి పనులు, ప్రజా సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పలువురు కాంగ్రెస్ బిజెపి మరియు ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్‌లో చేరుతూ మద్దతు తెలుపుతున్నారు...గ్రామ గ్రామాన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రజానీకం సైతం అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్నది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.......కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు.. ఆరు అబద్ధాలు,కాంగ్రెస్ బిజెపి పార్టీలను నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లే, 50 ఏండ్లపాటు మనల్ని అరిగోస పెట్టిన కాంగ్రెస్ పార్టీని ఏ ఒక్కరూ నమ్మొద్దని, కాంగ్రెస్ పార్టీని బోధపెడుధం ప్రతిపక్ష కల్లబొల్లి మాటలు నమోదు, రాబోయే రోజుల్లో, ఎలక్షన్ తర్వాత ప్రతి ఒక్కరికి పెన్షన్, విడతలవారీగా 5 వేలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచనుంది, రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టింది, రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి, ఇలా చెప్పుకుంటూ పోతే 365 సంక్షేమ పథకాలు అమలు చేసింది రాష్ట్ర ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి కేసీఆర్ కడాకు నోటు లెక్క... చిల్లర కోసం వంగితే.. కడకు నోటు పడిపోతుంది. చిల్లర మనకు అవసరమా..? ప్రజలు ఆలోచించాలి..? బాజిరెడ్డి అనే వ్యక్తి ప్రజల మనిషి... ప్రజల కోసం అనునిత్యం 24 గంటలు పని చేసే వ్యక్తి కావాలా... మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసే.. పనిచేయని పనికిమాలిన ప్రతిపక్ష నాయకులు కావాలా...? గ్రామాల్లో వచ్చే ప్రతిపక్ష నాయకులను నిదియ్యండి.. ప్రజల కోసం అనునిత్యం ఆలోచించే పార్టీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే.10ఏండ్లుగా అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ మళ్లీ అధికారంలోకి వచ్చాక చేపట్టే కార్యక్రమాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారాయని, ఒకప్పుడు గ్రామాల్లో కరెంట్ ఉండేది కాదు, తాగడానికే నీళ్లు ఉండేవి కాదు, ఇప్పుడూ ఏ గ్రామంలో చూసిన పచ్చని పంట పొలాలు, నిండుగా ఉన్న చెరువులతో కళకళలాడుతున్నాయని గుర్తు చేశారు. గ్రామాల్లో పెద్దఎత్తున సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించినట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దయవల్ల మంత్రి పదవి వస్తుందని ఆయన పేర్కొన్నారు అనంతరం ఇంకా మరింత అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు వివరించారు.

# పోచారం శిఖండి రాజకీయాలు మానుకో



### .. పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై ఏనుగు ఫైర్

బాన్సువాడ టౌన్, నవంబర్ 22(సూర్య మేజర్‌న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతామని అక్కస్సుతోనే తనపై శిఖండి రాజకీయాలు చేస్తున్నారని, తాను భూమిని కబ్జా చేసినట్లు పోచారం శ్రీనివాస్ రెడ్డి నిరూపిస్తే ఎన్నికల పోటి నుండి నిష్క్రమిస్తానాని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మాల్యాద్రిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపు కోసం ప్రత్యర్థి పార్టీ నాయకుల పై ఆరోపణలు చేసే ముందు నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలని తాను తన స్వగ్రామం ఎర్రపహాడులో ఒక ఎకరం భూమి కబ్జా చేసిన ఎన్నికల పోటీ నుండి నిష్క్రమిస్తానన్నారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి కి నియోజకవర్గంలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గ్రామాల్లో ప్రచారానికి వెళ్తే తండాలు, గ్రామాలు భ్రమరథం పడుతున్నారన్నారు. నియోజకవర్గంలో పోచారం కుటుంబ సభ్యుల అవినీతి అక్రమాలను అడ్డుకట్ట వేయడానికి తాను వచ్చానని ప్రజలు ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలన్నారు. నియోజకవర్గంలో నిజమైన పేదవారికి ఇళ్లను కేటాయిస్తామని, రైతన్నలకు డిస్ట్రిబ్యూటర్ కెనాల్ ద్వారా సాగునీరు అందించేందుకు కాలువలు నిర్మిస్తామన్నారు. తనపై ఆరోపణలు చేసే ముందు ప్రభుత్వంలో ఉన్న మీరు తాను భూములు కబ్జా చేసి ఉన్నట్లయితే విచారణ చేయవచ్చని కేవలం తాను ఇక్కడ పోటీ చేస్తున్నందుకే తనపై పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని మా స్వగ్రామం స్వయంగా మనమిద్దరం వెళ్లి తెలుసుకుందామని నిజమని తెలిస్తే తాను పోటి నుంచి తప్పుకుంటానని తిమ్మాపూర్ వెంకన్న సాక్షిగా ప్రమాణం చేద్దామని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యానికి హామీలను నెరవేరుస్తామని, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు 15000, కౌలు రైతులకు 12,000, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500, 500 గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆడబిడ్డ వివాహానికి లక్ష రూపాయలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం అందిస్తుందన్నారు. ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గుర్తయినా చేతు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాల్యాద్రి రెడ్డి, పిసిసి డెలిగేట్ కూనిపూర్ రాజారెడ్డి, నాయకులు ప్రతాప్ సింగ్, మైలారం భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నందు పటేల్, సర్పంచ్ అరిగే సాయిలు, తుమ్ సాయ గౌడ్, వెంకట్ రెడ్డి, యూసుఫ్, విఠల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ చూపు కాంగ్రెస్ వైపు

### .. బిజెపికి రాజీనామా చేసిన భాస్కర్



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 22(సూర్య మేజర్‌న్యూస్): రాజకీయాల్లో తనకంటూ గుర్తింపు తెచ్చుకుని, బారసాలో బలమైన నాయకుడుగా పేరుగాంచిన కొత్తకొండ భాస్కర్ అన్యూన్యంగా 2021లో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కొత్తకొండ ఎన్నికల సమయంలో అంతే అనూహ్యంగా బిజెపికి, పదవికి రాజీనామా చేశారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బాన్సువాడ సిట్టింగ్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డినీ ఓడిరచడం లక్ష్యంగా బిజెపిలో చేరానని, కాగా బిజెపి, టిఆర్ఎస్ ఒక్కటేనని ప్రజల్లో అపోహ ఉందని అందువల్లే పార్టీని వీడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2001లో టిఆర్ఎస్ పార్టీ పెట్టినప్పుడే ఆయన పార్టీలో చేరారు. 2001లో బాన్సువాడ జడ్పిటిసిగా టిఆర్ఎస్ నుంచి గెలుపొందారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా గతంలో బాన్సువాడ వచ్చినప్పుడు భాస్కర్ ఏం చేస్తున్నాడు అని సభా వేదికపై ఆరా తీశారు. ఆ పార్టీలో కొత్త కొండకు ఆ విధమైన గుర్తింపు ఉండేది. కాగా కొన్ని రాజకీయ పరిస్థితుల వలన ఆయన పార్టీని వీడి బిజెపిలో చేరడం జరిగింది. రాజకీయ పెనుమార్పుల్లో భాగంగా బిజెపిలో చేరిన ఆయన ఆ పార్టీలో కూడా స్థిరపడలేకపోయారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఓడిరచాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తుంది. టిఆర్ఎస్ పార్టీ పెట్టక ముందు భాస్కర్ కాంగ్రెస్ పార్టీలో పలు కీలక పదవులు చేపట్టారు. గతంలో కాంగ్రెస్‌లో కీలక పదవులు చేపట్టిన భాస్కర్ సొంతగూడు (కాంగ్రెస్)లో చేరుకోవాలని యోచిస్తున్నట్లు తెలుస్తుంది. పోచారం నీ ఓడిరచడమే లక్ష్యంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

## అభివృద్ధి కేవలం బారసా పార్టీకే సాధ్యం



బీబీపేట్ మండలం లోని ఇస్సన్ గర్ , ఉప్పర్ పల్లి, మల్కాపూర్, తుజాల్ పూర్, షేర్ బీపెట్ గ్రామాలలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ కు బోనాలతో ఘనస్వాగతం పలికారు. కామారెడ్డి నియోజకవర్గనికి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పోటీ చేస్తున్నందున గడప గడప ప్రచారం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి వచ్చి ఇక్కడ పోటీ చేయడం అదృష్టం అన్నారు. మన కామారెడ్డి నియోజవర్గం ఇంకా చాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బారాస ప్రభుత్వం ప్రజలను ఆదుకునేందుకు అత్యున్నతమైన పథకాలు రైతులను ఆదుకునేందుకు రైతు బీమా రైతు బంధు ,తల్లి బిడ్డల క్షేమం,ఆసరా ఫెంక్షన్,సాగునీరు,త్రాగునీరు, 24 గంటల కరెంట్, లాంటి ఎన్నో ప్రజా సంక్షేమలను దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్నమని తెలియజేశారు. ఈ రోజు తెలంగాణ ప్రతిష్ట వివిధ రాష్ట్రాల కొనియాడుతున్నాయని ఆయాణపేర్కొన్నారు. అనంతరం ఇ యొక్కరాష్ట్ర నికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సేవలు ఎనలేనిమని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును గెలిపించుకొని ఇంకా ఇంకా అభివృద్ధి కోసం తాముకూడా పరితపిస్తానాని రాబోవు కాలంలో అత్యంతవైభవంగా తీర్చుదిద్దుతానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గతంలో ఎన్నిపార్టీలు వచ్చిన ఇలాంటి అభివృద్ధి ని మునుపెన్నడూ చూడలేమనిఅన్నారు. రాబోవుఎన్నికలలో మంచి మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో, రెండు మండలాల ఇన్చార్జ్ తిమయ్య గారి సుభాష్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమకుమార్, మండల అధ్యక్షుడు వెంకటగౌడ్ ,ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా గ్రామాల బా రాస యువజన నాయకులు,ఇతర గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇవి అభివృద్ధి, అరాచకానికి మధ్య జరుగుతున్న ఎన్నిక

# రేవంత్ రెడ్డి బెదిరింపులకు భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ

### కాంగ్రెస్ పార్టీ పేరును ప్రజలు రెడ్ డైరీలో రాసుకున్నారు

### రౌడీయిజం, గూండాయిజాన్ని ప్రోత్సహించే వాళ్లకు పట్టం కట్టవద్దు

### ఇప్పుడు బీఆర్ఎస్ జిల్లాలకు ఐటీ విస్తరిస్తుంటే,... ఆనాడు కాంగ్రెస్ అల్లర్లను విస్తరించింది

### అల్లర్లు సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య

### అలాంటి అస్థిర ప్రభుత్వాలు మనకు అవసరమా ?

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నిజామాబాద్, నవంబర్22(సూర్య న్యూస్)ఇది బీఆర్ఎస్ అభివృద్ధికి, కాంగ్రెస్ అరాచకానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు అన్నారు. "పోలీసుల పేర్లను రెడ్ డైరీలో రాసుకుంటామని రేవంత్ రెడ్డి అంటున్నారు. రేవంత్ రెడ్డి గారూ... మీ బెదిరింపులకు భయపడేవాళ్లు ఎవరూ లేరు ఇక్కడ." అని హెచ్చరించారు. అధికారులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారని, ఎన్నికల కమిషన్ పరిధిలో అధికారులు పనిచేస్తున్నారన్న విషయాన్ని మరిచిపోయి ఏదో చెద్దామని అనుకుంటే కాంగ్రెస్ పార్టీ పేరును మాత్రం తెలంగాణ ప్రజలు రెడ్ డైరీలో ఇప్పటికే రాసుకున్నారని స్పష్టం చేశారు. ఇలా దాడులకు తెగబడితే కాంగ్రెస్ పార్టీకి మనుగడ ఉండదని నిప్పులు చెరిగారు. బోధన్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి షకీల్, కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని కవిత గారు తీవ్రంగా ఖండించారు.

బుధవారం రోజున నిజామాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో కవిత గారు మీడియాతో మాట్లాడారు. 80 సీట్ల కంటే ఒక్కటి తక్కువగా వచ్చినా ఏదంటే అది చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నారని, ఇలాంటి సవాళ్లను 10 సార్లు చేశారని, కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని గత ఎన్నికల్లో అన్నారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా రెండు మూడు నెలలకే ప్రభుత్వం అస్థిరమైతుందని స్పష్టం చేశారు. కర్నాటకలో అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాకముందే కుమ్ములాటలు మొదలయ్యాయని, ఇప్పటికే సిద్దరామయ్య, డీకే శివ కుమార్ పోటీ పడుతుంటే కొత్తగా సతీష్ అనే కాంగ్రెస్ ఎమ్మెల్యే తానే సీఎం అవుతానని అంటున్నారని చెప్పారు. రాజస్థాన్ లో అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ ఎప్పుడూ కొట్లాడుకుంటూనే ఉంటారని, మధ్య ప్రదేశ్ లో ప్రజలు అధికారం ఇస్తే కమల్ నాథ్, జ్యోతిరాదిత్య సింధియా కొట్లాడుకొని ఏడాదిలోనే ప్రభుత్వాన్ని కూల్చేశారని వివరించారు. కాబట్టి తెలంగాణకు కూడా పూటకో ముఖ్యమంత్రి కావాలా, మనకూ అస్థిరమైన పరిపాలన కావాలా అన్నది ఆలోచన చేయాలని ప్రశ్నించారు. రాజకీయ సుస్థితం, సరైన శాంతి భద్రతల వల్లనే హైదరాబాద్ కు పరిశ్రమలు వస్తున్నాయని, ప్రశాంతంగా ఉంటేనే పెట్టుబడులు, పరిశ్రమలు వస్తాయని అన్నారు. మంచినీళ్లు కూడా ఇవ్వని వ్యక్తులు రేపు అధికారంలోకి వస్తే ఏం చేస్తారో అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం జిల్లాలకు ఐటీ రంగాన్ని విస్తరిస్తోందని, కానీ ఆనాడు కాంగ్రెస్ పార్టీ జిల్లాలకు అల్లర్లను విస్తరించిందని మండిపడ్డారు. ఎవరు ఏం చేస్తారో చేసుకోండి అన్నట్లు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ బోధన్ అభ్యర్థి షకీల్ పై కాంగ్రెస్ నేతలు దాడి చేశారని, నిజామాబాద్ జిల్లాకు వచ్చిన రేవంత్ రెడ్డి కొంత బాధ్యతగా మాట్లాడుతారని అంతా అనుకున్నారని కానీ ఉల్టా పోలీసులను విమర్శిస్తున్నారని వివరించారు. ఇలా రౌడీయిజం, గూండాయిజాన్ని ప్రోత్సహించేవాళ్లకు పట్టం కట్టవద్దని, వారికి ఎక్కడికక్కడా నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఎవరి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్లాటలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఢిల్లీ నంచి వచ్చి కాంగ్రెస్ నేతలు అనేక మాట్లాడుతున్నారని, ఈ 10 ఏళ్లలో బీఆర్ఎస్ పార్టీ ఏం తప్పు చేసిందని అడిగారు. బీఆర్ఎస్ తో ఒక చిన్న తప్పైనా జరిగిందా అని ప్రశ్నించారు. తాము అభివృద్ధి వైపు వెళ్లుంటే వాళ్లు అరాచకం వైపు వెళ్తున్నారని అన్నారు. ఈ ఎన్నిక అభివృద్ధి, అరాచకానికి మధ్య జరుగుతున్న ఎన్నిక అని, ఎటు వైపు ఉంటారో ప్రజలు ఆలోచించాలని కోరారు. నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజాదరణ పెరుగుతోందని, దాన్ని జీర్ణం చేసుకోలేక తమ పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలపై భౌతిక దాడికి దిగడం చాలా హేయమైన అంశమని అన్నారు. రౌడీల్లా, వీధి గూండాల్లా కాపుకాసి మాటు వేసి తమ అభ్యర్థులపై దాడి చేయడం దారుణమని ఖండించారు. మొన్న దుబ్బాకలో, నిన్న మంథనిలో, ఈ రోజు బోధన్ లో జరిగిందని, కాంగ్రెస్ పార్టీ నిజమై స్వరూపం, సంస్కృతి బయటపడుతున్నదని తెలిపారు. కాంగ్రెస్ చరిత్ర అంతా కూడా ప్రతీ చోట అల్లర్లు, అరాచకాలు, దాడులు చేయడంతోనే గడిచిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1990లో, 19191లో , 1992లో, 1998లో, 2007లో , 2012లో నిజామాబాద్, రంగారెడ్డి, నల్గొండ, హైదరాబాద్, మెదక్, అదిలాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ లో రకరకాల అల్లర్లు, గూండాయిజం పేరిట ప్రజల మధ్యలో చిచ్చు రేపారని, ప్రజల మధ్యలో అల్లకల్లోలం రేపడంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని స్పష్టం చేశారు. 1990 నుంచి 2012 మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో 10 దఫాల్లో 113 రోజుల పాటు కర్ఫ్యూ పెట్టారని గుర్తు చేశారు. బోధన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ప్రజలు ఏమి చేస్తారో చెప్పాలని, కానీ ఇలా ఇలా గూండాయిజం, రౌడీయిజం చేయడం ఎందుకని ప్రశ్నించారు. అభద్రతాభావంతో ఉన్నారని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకొని సీట్లు తెచ్చుకోలేక తమ అభ్యర్థిపై దాడి చేస్తే వచ్చేదేమిటని అడిగారు. 10 ఏళ్ల కాలంలో చిన్న మతకల్లోలం లేకుండా, రౌడీలు, గూండాలు లేకుండా పరిపాలన సాగిస్తున్న సందర్భంగా రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని చెప్పారు. ఆ పరిశ్రమల ద్వారా లక్షల సంఖ్యలో పిల్లలకు ఉద్యోగాలు వస్తున్నాయని పేర్కొన్నారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయా అన్నది తల్లిదండ్రులు ఆలోచించాలని, కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే పనిచేద్దామా, ప్రైవేటు పెట్టుబడులు మనకు వద్దా అన్నది ఆలోచించాలని కోరారు. 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చామని, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ 24 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, అందులో తెలంగాణ ప్రాంతానికి కేవలం 10 వేల ఉద్యోగాలు వచ్చాయని, అంటే ఏటా వెయ్యి ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని వివరించారు. అధికారంలోకి రాగానే 2.5 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కర్నాటకలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ చిన్న ముందడుగు పడలేదని ఎండగట్టారు. బళ్లారిలో ప్రపంచ జీన్స్ కేపిటల్ చేస్తానని రాహుల్ గాంధీ అన్నారని, కానీ అక్కడ కరెంటు లేక ఫ్యాక్టరీలు మూతబడుతున్న పరిస్థితి ఉందని అన్నారు. ఇటువంటి వాళ్లు వచ్చి తమకు పాఠాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. తమతో కాంగ్రెస్ పార్టీ పనితీరులో, నాయకత్వంలో, చిత్తశుద్ధిలో ఎక్కడాసాటిరాదని, మరి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఎన్నుకోవాలి ప్రశ్నించారు. యువతను పకోడీలు వేసుకోవాలని బీజేపీ పార్టీ అంటున్నదని, కాంగ్రెస్ పార్టీ యువతను అరాచకంవైపు తీసుకెళ్తున్నదని విమర్శించారు. సీఎం కేసీఆర్ మాత్రం మన బిడ్డలు డాక్టర్లు,ఐఏఎస్ లు,ఐపీఎస్ లు కావాలని ఆంకాంక్షిస్తున్నారని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో గత ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన టికెట్లను ఈ సారి ఇతరులకు ఇచ్చి తమ పార్టీ నిజామాబాద్ రూరల్ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్ పై మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. బాజీరెడ్డి ఆర్టీసీ చైర్మన్ గా ఉన్న సమయంలోనే ఆ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేశామని, ఉల్టా ఆర్టీసీ ఉద్యోగులకు అన్యాయం చేసినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడడం తగదని స్పష్టం చేశారు. ఎస్సారెస్పీని చూపించి ఓట్లు అడుగుతాం బీఆర్ఎస్ ఏం చూపించి ఓట్లు అడుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారని, నిజామాబాద్ జిల్లాకు వచ్చి రేవంత్ రెడ్డి చూడాలని, గత కంటే మూడు రెట్ల ఆయకట్టు పెరిగిందని స్పష్టం చేశారు. ఆ ప్రాజెక్టును జవహార్ లాల్ నెహ్రూమొదలుపెడితే తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పూర్తి చేశారని వివరించారు. ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇస్తున్నదని సీఎం కేసీఆర్ అని, కాబట్టి ఎస్సారెస్పీ గురంచి మాట్లాడే అధికారం, హక్కుకాంగ్రెస్ పార్టీకి లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీకి నిజామాబాద్ జిల్లాలో ఓటు అడిగే హక్కు లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్ , మేయర్ దండు నీతు కిరణ్, సీనియర్ పార్టీ నాయకులు అలీమ్ , రాజా రామ్ యాదవ్ , మధు , ఖుద్దుస్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ లోకి భారీ చేరికలు



ఇన్చార్జి శ్రీ తిమ్మయ్యగారి సుభాష్ రెడ్డి సమక్షంలో బీబీపేట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎక్కలగారి వెంకట్ గౌడ్ , మాజీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్ , 20 మంది కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు లను సుభాష్ రెడ్డి కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీ లో కి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి చేరిన ఒలంపిక్ సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు గడీల రాములు



కంటేశ్వర్ నవంబర్ 22 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ నగరానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గడీల రాములు కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ సమక్షంలో బుధవారం పార్టీ కండువా కప్పుకున్నారు. రూరల్ నియోజకవర్గానికి చెందిన రాములు ఇదివరకు ఒలంపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. గతంలో బాజిరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. ఆయన దూరం పెట్టిన తర్వాత బీఆర్ఎస్ లోనే కొనసాగిన రాములు ఎట్టకేలకు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బి.ఆర్.ఎస్.లోకి వలసలు...

## రోజు రోజుకి పెరుగుతున్న బి.ఆర్.ఎస్ పార్టీలో చేరికలు...

## 11వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఖాళీ...

## 1000 మంది తో బి.ఆర్.ఎస్ లో పార్టీ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉస్మాన్ ఖాన్...

## గులాబీ కండువా తో బి.ఆర్.ఎస్ పార్టీ లోకి ఆహ్వానించిన బి.ఆర్.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల



నిజామాబాద్,నవంబర్22(సూర్య న్యూస్)బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ బిగాల సమక్షంలో 11వ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉస్మాన్ ఖాన్ 1000 మంది తో కలిసి బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు.బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన వారు:-1)ఉస్మాన్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు2)వదూద్ అలీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు 3)వలి ఉద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు

ఈ కార్యక్రమంలో సూదం రవి చందర్, సత్య ప్రకాష్,దండు శేఖర్,రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి చేసే వారికి ఓటు వేస్తే సేవ చేస్తారు .. చెడ్డవారికి చేస్తే దోచుకుంటారు





బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 22(సూర్య మేజర్న్యూస్): నియోజకవర్గానికి మంచి చేసే వారికి ప్రజలు ఓటు వేస్తే సేవచేస్తారని, చెడ్డ వారికి ఓటు వేస్తే దోచుకుంటారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్షిండే అన్నారు. శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రుద్రూరు మండలంలోని బొప్పాపూర్, రుద్రూరు మండల కేంద్రం, వర్ని మండలంలోని యస్యన్పురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గత పది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పనులను, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పాలిచ్చే గేదె కు గడ్డి వేస్తే పాలు ఇస్తుంది. పొడిచే దున్నపోతు కు గడ్డి వేస్తే పొడుస్తుందన్నారు. గత ఎన్నికలలో మీరు ఓటు వేసి నన్ను గెలిపించినందుకు మీకు సేవ చేస్తున్నాను. మీరు అడిగిన పనులన్నీ చేసానన్నారు. అందుకే ప్రజలు మంచిగా ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి గతంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏమి పని చేయలేదు. అందుకే ప్రజలు చిత్తుగా ఓడిరచారని తెలిపారు. 2018 ఎన్నికలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో టీఆర్ఎస్ తరుపున ఓడిన ఏకైక వ్యక్తి ఏనుగు రవీందర్ రెడ్డి అన్నారు. మంచి పనులు చేయలేదు కాబట్టే ప్రజలు ఓడిరచారని పేర్కొన్నారు. తాను బాన్సువాడ నియోజకవర్గానికి 11,000 డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేయించి ప్రజలకు అందించానని, ఏనుగు రవీందర్రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇల్లు ఒక్కటి కూడా కట్టించలేదు. గ్రామాలలో ఒక్క అభివృద్ధి పనులు చేయలేదు. అందుకే చిత్తుచిత్తుగా ఓడిపోయాడన్నారు. పేదింటి ఆడబిడ్డ కళ్యాణలక్ష్మీ పథకంలో కూడా లంచం తీసుకున్న దౌర్భాగ్యుడు ఏనుగు రవీందర్ రెడ్డి. అక్రమాలపై ఎవ్వరైనా అడిగితే వాళ్ళపై కేసులు పెట్టి హింసించిన దుర్మార్గుడు, శాడిస్టు ఏనుగు అన్నారు. స్వగ్రామం ఎర్రపాడులో దళితుల భూములు ఆక్రమించిండు. ప్రభుత్వ భూములలో ఫాం హౌజ్ కట్టుకున్నాడన్నారు.

కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి బాన్సువాడ కాంగ్రెస్ టిక్కెట్ తెచ్చుకున్నాడని, ఇప్పుడు బాన్సువాడకు వచ్చింది ఇక్కడ కూడా భూములు ఆక్రమించడానికి, డబ్బులు సంపాదించడానికి, ఆస్థులు పెంచుకోవడానికి అన్నారు. బాన్సువాడ ప్రజలు అమాయకులు కాదు, నిన్ను బండకేసి కొడతారని ఏనుగును హెచ్చరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం రవీందర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి, బద్యానాయక్, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అహంకారాన్ని ఓడించి ఆత్మగౌరవాన్ని గెలిపించండి.





## బాల్కొండ నియోజకవర్గాన్ని బానిస సంకెళ్ళ నుండి విముక్తి చేస్తా.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్.

బాల్కొండ,నవంబర్22(సూర్య న్యూస్)

బాల్కొండ మండలం వన్నెల్ బి, ముప్కాల్ మండల కేంద్రం, కొత్తపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టికి అండగా ఉండి గెలిపించాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బందు పేరు చెప్పి రైతులకు రావాల్సిన అన్ని సౌకర్యాలు రాకుండా మోసం చేసిందని రైతు దగ్గర ధాన్యం కొనుగోలులోనూ రైతులను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం 15000 లకు పెంచుతామని తెలిపారు. అలాగే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఆడబిడ్డలకు

500 రూపాయలకు గ్యాస్ సిలిండర్,భూమి లేని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12000, ప్రభుత్వం వచ్చిన తొలి యాడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు,నిరుద్యోగ భృతి చెల్లిస్తామని తెలిపారు. ఇళ్ళు లేని వారికి ఇళ్ళు కట్టుకోవడానికి 5 లక్షల సాయం అందిస్తామని తెలిపారు.

ఈసారి కాంగ్రెస్ పార్టికి అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందూర్,నవంబర్22(సూర్య న్యూస్) నిజామాబాదు నగరం లోని బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ క్యాంపు కార్యాలయం లో పద్మశాలి నగర అధ్యక్షులు పెంటం జగన్ మరియు ప్రధాన కార్యదర్శి పేంటీ బాలరాజ్ కోశాధికారి శ్రీకాంత్ బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ గారి సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా సూర్యనారాయణ గారు మాట్లాడుతూ బీజేపీ పథకాల కు ఆకార్షితులై పద్మశాలి యువజన నాయకులు రావడం సంతోషంగా ఉంది అన్నారు మీ అందరికి అందుబాటులో ఉంటూ మీ వెంట ఉంటామని అన్నారు ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ ధన్ పాల్ సూర్యనారాయణ గారి గెలుపు కోసం పద్మశాలి యువత ని ఏకం చేస్తామని అన్నారు అన్న గారి



గెలుపు కోసం ప్రతి ఒక్కరం కష్ట పడుతామణి అన్నారు ఈ కార్యక్రమం లో గజం ఎల్లప్ప బీజేపీ నాయకులు ఉన్నారు

## చేతులెత్తేసిన ఆర్ఎంపీ డాక్టర్ ఐదు సంవత్సరాల బాలుడు మృతి :-



బాల్కొండ,నవంబర్22(సూర్య న్యూస్) బాల్కొండ మండలంలో బుధవారం రోజున ఇత్వార్ పేట్ గ్రామ శివారులో ఉన్న ఇటుక బట్టికి ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా చెన్నై పాలెం గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులతో సహా బతుకుదెరువు కోసం వచ్చిన వాళ్లలో ఒక కుటుంబానికి చెందిన బాలుడు చందు వయసు ఐదు సంవత్సరాలు బాలుడు చందు తండ్రి ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు తీసుకొని వెళ్లి గొంతులో నొప్పి అన్నం సరిగ్గా తినడం లేదని సమీపంలో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ కి తెలియజేసి సంప్రదించడంతో డాక్టర్ నాలుగు రోజులుగా బాలుడికి చికిత్స చేస్తుండగా బాలుడి ఆరోగ్య పరిస్థితి మితిమీరడంత తెలిసి తెలియని చికిత్స పరిధి మితిమీరడం ద్వారా, నాలుగు రోజుల తర్వాత బాలుడు పరిస్థితి మితిమీరడంతో ఆర్ఎంపీ డాక్టర్ చేతులు ఎత్తేసి వారి తండ్రి కీ తక్షణమే బాలుడిని ఇక్కడి నుండి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లనని చందు తండ్రి కీ తెలియజేయడం జరిగింది. బాలుడు తీసుకొని బాల్కొండ మండల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే బాలుడు మరణించడంతో బాలుడు తండ్రి లబోదిబోమంటూ కన్నీరు కాస్తు ఆందోళనకు గురయ్యారు సమీపంలో ఉన్న స్థానికులు బాధతో వారి పరిస్థితిని చూస్తూ గ్రామాల్లో ఉన్న ఆర్.ఎం.పి పిఎంపి డాక్టర్లు పేషంట్ల దగ్గర నుండి డబ్బులకు ఇష్ట రాజ్యాంగ ఆశించి డబ్బులు తరుముకోవాలనే ధ్యాసలో అమాయక ప్రజల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు వల్ల పరిధిలో లేకున్నా గాని పరిధి దాటి చికిత్స చేస్తున్నారని చికిత్స చేయడం ద్వారా బాలుడు చందు మరణానికి కారణం ఆర్ఎంపీ డాక్టర్ అని ప్రతిచోట ఆర్.ఎం.పి పి.ఎం.పి డాక్టర్లు పరిధిదాటి చికిత్స చేస్తున్నారని స్థానికులు తెలియజేశారు. పరిధి దాటి చికిత్స చేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ చేతుల్లో ఐదేళ్ల చందు అనే బాలుడు మృతి చికిత్స చేస్తూ ఉండగానే పిల్లగాడు సీరియస్ కావడంతో తన చేతులు దులుపు కోవడానికి తక్షణమే ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని చందు తండ్రికి ఆర్ఎంపీ. డాక్టర్ తక్షణమే పిల్లల్ని తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని అనగానే తండ్రి బాలుని తీసుకొని బయలుదేరుతున్న మార్గమధ్యలోనే బాలుడు మృతి చెందడం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు. బాల్కొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సంఘటన చోటుచేసుకుంది ఆంధ్రప్రదేశ్ నెల్లూరు డిస్టిక్ నుండి బతుకు దేరుకోసం వలస వచ్చిన బాల్కొండ మండలం ఇత్వార్ పేట్ గ్రామ చివర్లో ఉన్న ఇటుక బట్టీలో పనిచేసుకోవడానికి బతుకుదెరువు కోసం వలస వచ్చిన కుటుంబీకులతో పాటు చందు తండ్రి కూడా రావడం జరిగింది. చందు వయసు ఐదు సంవత్సరాలు ఆ బాలుడికి గొంతులో నొప్పి వచ్చిందని సమీపంలో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ని సంప్రదించారు.తండ్రి ఆర్ఎంపీ డాక్టర్ డబ్బులు తన్నుకోవాలని పరిధి దాటి చికిత్స చేయడంతోనే ఐదేళ్ల బాలుడు మరణించాడని స్థానికులు తెలియజేశారు. ఆర్ఎంపీ డాక్టర్ తన పరిధిలో చికిత్స లేనప్పుడు సంబంధిత డాక్టర్ని సంప్రదించాలని బాలుడి తండ్రికి తెలియజేయకపోవడం వల్లనే బాలుడు మరణించాడని బాలుడి చివరి దశలో ఉన్నప్పుడు ఆర్ఎంపీ డాక్టర్ చేతులు ఎత్తేసి చందు తండ్రిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని ఆర్ఎంపీ డాక్టర్ తెలియజేయడంతో బాలుని తీసుకెళ్తూ ఉండగా మార్గమధ్యంలోనే ఐదేళ్ల చందు అనే బాలుడు మరణించడం జరిగిందని. మరణించిన చందు అనే బాలుడు తండ్రి చందు మృతదేహాన్ని తన స్వగ్రామమైన ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా చెన్నై పాలెం గ్రామానికి తరలించారని బాలుడు మృతదేహానికి తన గ్రామానికి తీసుకెళ్లడానికి కూడా వారి తండ్రి వద్ద డబ్బులు లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది, స్థానికుల సహకారంతో డబ్బులు కూడా పెట్టి బాలుడి స్వగ్రామానికి మృతదేహాన్ని తరలించడం జరిగిందని స్థానికులు తెలియజేశారు.

# పోచారం గెలుపు తథ్యం

### .. బారస నేత దేవారం సాయిరెడ్డి



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 22 (సూర్య మేజర్ న్యూస్ ): బాన్సువాడ భరాసా అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి గెలుపు నల్లేరు పైన నడకేనని, గెలుపు తథ్యం అని భరాసా నేత దేవారం సాయిరెడ్డి అన్నారు. మండలంలోని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన భరాసా నేతస్థానిక రాజకీయాలపై సూర్యన్యూస్ తో ముచ్చటించారు. నియోజకవర్గంలో పదివేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, అభివృద్ధిలో రాష్ట్రంలోనే బాన్సువాడను 5వ స్థానంలో నిలిపిన ఘనత శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈరోజు ఏ గ్రామంలో చూసినా సిసి రోడ్లు, మెటల్ రోడ్లు దర్శనమిస్తూన్నాయని అన్నారు. విద్యా, వైద్య రంగాల్ని అభివృద్ధిపరిచి, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర రాజధాని, జిల్లా కేంద్రాలకు పరిమితమయ్యే విద్యా సంస్థలను, కళాశాలను, నర్సింగ్ కళాశాలను, బాన్సువాడలో ఏర్పాటు చేయించిన గొప్ప నాయకుడు అన్నారు. రాజకీయాలకతీతంగా అన్ని కుల సంఘాలకు, మైనార్టీలకు భవనాలకు నిధులు కేటాయించాన్నారు. నియోజకవర్గం, మాట అలా ఉంచితే, బాన్సువాడ పట్నంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయి అన్నారు. పట్టణంలోని సెంటర్ లైటింగ్ పట్టణానికి ఆకర్షణ అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన పార్కు, కల్కి చెరువును అభివృద్ధి పరిచి పర్యాట కేంద్రంగా తీర్చిదిద్దారు. గ్రామాల్లో100% సిసి రోడ్ పనులు, డ్రైనేజీ పనులు,ఇంటింటికీ త్రాగునీరు అందించడానికి ప్రత్యేక శ్రద్ధతో మిషన్ భగీరథ పనులు పూర్తి చేయించమన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి అడిగింది తడువుగా, నిధులు మంజూరు చేయించి కాలనీలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన కొనియాడారు. ఆయన వద్దకు ఎవరు వెళ్లిన ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. నియోజకవర్గంలో ఏ వ్యక్తి అయినా అనారోగ్యం పాలైనప్పుడు, నేనున్నానంటూ భరోసా ఇచ్చి, వైద్య శిక్షలు అందించడానికి సహాయపడే, ఏకైక వ్యక్తి పోచారం రెడ్డి అని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే శ్రీనివాస్ రెడ్డి విజయం నల్లేరు పై నడికేనని, రికార్డ్ స్థాయి మెజార్టీ కోసం కృషి చేస్తున్నామన్నారు. మహోన్నత వ్యక్తిని గెలిపించుకోవాలని ప్రతిరోజు ప్రచారాలు నిర్వహిస్తూ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఎన్నికల ప్రచారం సంక్షేమ పథకాలు, డబుల్ బెడ్ రూం లపై ప్రశ్నించిన గ్రామస్తులు





ఎడపల్లి, నవంబర్ 22(సూర్య న్యూస్)నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలంలో బిఆరెస్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రచారానికి పలు గ్రామాల్లో నిరసన సెగలు తగిలాయి. ఊరురా గ్రామస్తులు అభివృద్ధి, సంక్షేమ పతకాలపై ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు ఎక్కడా అంటూ ప్రశ్నించారు.అంబం, ఏఆర్పీ క్యాంపు , బ్రాహ్మణ పల్లి, జైతపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే షకీల్ తన ప్రచారం నిర్వహిస్తుండగా కాంగ్రెస్, బీజేపీ నాయకులతో పాటు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు.డబుల్ బెడ్ రూంలు, మూడేకరాల భూములు, ఉద్యోగాలేవంటూ ప్రశ్నించారు.ఓదశలో బిఆరెస్, కాంగ్రెస్, బీజేపీ శ్రేణులమధ్య ఘర్షణకు దారి తీసింది.ఏఆర్పి క్యాంపు గ్రామంలో గ్రామస్తులు ఎమ్మెల్యేను ప్రశ్నించగా ఓ మండల నాయకుడు కల్పించుకొని మీరెవరు అడగడానికి అంటూ ప్రశ్నించారు. దీంతో వారిమధ్య వైరం షురూ అయింది. నిరసనలు వ్యక్తం కావడంతో ఎమ్మెల్యే షకీల్ బ్రాహ్మణ పల్లి గ్రామానికి వెళ్ళగా అక్కడ సైతం గ్రామస్తులు ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకొన్నారు. ఎమ్మెల్యే కారుపై గ్రామస్తులు పిడిగుద్దులు గుద్దడంతో ఎమ్మెల్యే షకీల్ వెనుదిరిగి వెళ్లిపోయారు, అనంతరం ఇరువర్గాలకు చెందిన స్థానికులు గొడవకు దిగారు. అక్కడి నుండి జైతపూర్ గ్రామంకు వెళ్లగా అక్కడ సైతం నిరసనసెగ తగలగా స్థానికనాయకులు అడ్డుకోవడంతో ఘర్షణవాతావరణం నెలకొంది. ఓ దశలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకొన్నారు. ఈ ఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. ,షకీల్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో షకీల్ ప్రచారం మధ్యలోనే తిరిగి వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా సాటాపూర్ గేటు వద్ద ఓ చాయ్ హోటల్ లో ఇరువర్గాలకు చెందిన నాయకులు మళ్ళీ గొడవకు దిగి ఒకరిపై ఒకరు పరస్పరం దాడులు చేసుకోగా స్థానికుల సమాచారంతో ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ శ్రీనివాస్ రాజు తమ పోలీస్ బలగాలతో అక్కడికి చేరుకొని లాఠీ ఛార్జ్ చేశారు. ఘటనస్థలంలో ఎవరూ ఉండకూడదని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం బిఆరెస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్లో పిర్యాదు లు చేశారు. లాఠీ ఛార్జ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు లాఠి దెబ్బలు తగిలినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

# సంసార వృక్షఫలం మోక్షమే!

భగవంతుడు ఈ శరీరాన్ని ఎందుకిచ్చాడనే అసహనంతో ప్రశ్నించేవాళ్లు చాలామంది ఉంటారు. ఈ శరీరం అనేది లేకపోతే ఏ కష్టాలూ ఉండవని వారి తలంపు. అటువంటి వారికి శరీరం విలువ తెలియదనే చెప్పాలి. జన్మలలో మానవజన్మ ఉత్తమమైంది. నిజానికి భగవంతుడు జీవులను ఉద్దేశించి 'మీకే జన్మ కావాలని' అడిగితే ఆయనను 'మానవజన్మ ఇమ్మని' కోరుతాం. ఆశ్చర్యం ఏమంటే, భగవంతుడు మొదట మానవుడినే సృష్టించినట్లు వేదాది గ్రంథాలు చెబుతున్నాయి. 'యః ఈశే అస్య ద్విపదః చతుష్పదః (23-3)' అన్నది యజుర్వేదం. రెండు పాదాలుగల ఉత్తమజన్మ మానవజన్మే. ఆ తర్వాతనే నాలుగు పాదాలు, అంతకంటే ఎక్కువ పాదాలుగల జన్మలు కలిగాయి. జీవకోటికి సుఖదుఃఖాలు అనుభవించడానికే సృష్టి ఉద్దేశితమైంది. మానవ శరీరం సృష్ట్యాదిలో భగవంతుని కరుణతో అయాచితంగా లభించిందే. బుద్ధిమంతులైన మానవులు సృష్టిగతమైన ఈ రహస్యాన్ని తెలుసుకొని వ్యవహరిస్తారు. మానవ శరీరం ఎంతో పుణ్యం చేస్తేగాని లభించదని మనందరికీ తెలుసు. కానీ, మొదట అయాచితంగా భగవంతుడు దాన్ని మనకు ఇచ్చిన విషయమే మన గ్రహింపులోకి రాదు. భగవంతుడే సృష్టికర్త. అతడు యజుర్వేదంలో (స ఓతశ్చ ప్రోతశ్చ విభూః ప్రజాసు. 32-8) చెప్పినట్లు అన్నింటిలోను ఓత ప్రోతమై ఉన్నాడు. ఇక్కడ 'అన్ని' అంటే సర్వ పదార్థాలని భావించాలి. మరి, సృష్టికంటే ముందు 'అతడొక్కడే ఉన్నాడా? అతనిలో ఏమీ లేవా?' అనే ప్రశ్న కలుగుతుంది. దానికి సమాధానం 'ఛాందోగ్యోపనిషత్తు'లో ఉంది. 'సదేవ సౌమ్యేదం అగ్ర ఆసీదేక మేవా ద్వితీయమ్' (6-2-1). సృష్టికంటే ముందు భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. అతడు అద్వితీయుడు అనే విషయం 'సత్' పదం వల్ల తెలుస్తున్నది. భగవంతుడు సూక్ష్మ పదార్థాలలోకెల్లా సూక్ష్మమైనవాడు. కనుకనే అంతటా వ్యాపించి ఉన్నాడు. పరమాణువులు సూక్ష్మమైనవి. అవి జ్ఞానం లేనివి. జీవులు వాటికంటే సూక్ష్మమైనవి. అవి జానం కలిగినవి. పరమాణువులకంటే, జీవులకంటేకూడ సూక్ష్మమైనవాడు భగవంతుడు. 'ముండకోపనిషత్తు' దీనిని ధ్రువపరుస్తున్నది.

## బాన్సువాడలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

### ... ఏనుగు రవీంధర్‌రెడ్డి



బాన్సువాడ టౌన్, నవంబర్ 22(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నసురుల్లాబాద్ మండలం కేంద్రంతోపాటు, బొమ్మందేపల్లి, హాజీపూర్, అంకోల్, సంగం, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అవినీతి, అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఎనలేని ర్పేమ దాగి ఉందని, అది కేవలం ఎన్నికల ఫలితాలతోనే బహిర్గతమవుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే ఆరు గ్యారెంటీలను అమలుచేసి తీరుతామని ఏకకాలంలో 2 లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని అదేవిధంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు సైతం ఆదుకోవడం కాకుండా వారికి ఉన్నట్టు ఉంటూ కష్ట కాలంలో ఆదుకోవడమే నా లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలకు కోరారు. అర్హులైన వితంతు, వికలాంగులు, వృద్ధాప్య ,ఒంటరి మహిళలకు, వికలాంగులకు, పింఛన్లు నాలుగువేలు ఇవ్వడం జరుగుతుంది ఆయన పేర్కొన్నారు. అందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాలాద్రి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, కూనిపూర్ రాజురెడ్డి, ప్రతాప్ సింగ్, అంజద్ ఖాన్, శంకర్ గౌడ్, తుం సాయి గౌడ్, నసుల్లాబాద్ సర్పంచ్ అరిగే సాయిలు, రామకృష్ణారెడ్డి, శివప్రసాద్, యూసుఫ్, సవాయి సాయిరాం, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



బాన్సువాడ టౌన్, నవంబర్ 22(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మరింత వేగం పుంజుకుంటుంది. ఇందులో భాగంగా బాన్సువాడ మండలంలోని ఇబ్రాహీంపేట్ గ్రామంలో 20 మంది యువకులు కాంగ్రెస్ బాన్సువాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు రవీంధర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఏనుగు రవీంధర్‌రెడ్డి పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని, తిరిగి ఇందిరమ్మ పాలన రావాలంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యుడు చిన్నొల్ల గంగారాం, మంత్రి సాయిలు, పెంట అనిల్, బండారి శశి, మనోజ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# మున్నూరు కాపులకు మేమున్నాం. నన్ను గెలిపియండి మి సమస్యల నీ ముందుండి తీరుస్తా.





### డి శ్రీనివాస్ గారితో నా సంబంధం

### అన్న తమ్ముల అనుబంధం

### డి శ్రీనివాస్ గారు మున్నూరు కాపుల సంక్షేమం కోసం

### పరితపించే వారు

### ఆయనకు బిఆర్ఎస్ పార్టీ ద్రోహం చేసింది

నిజామాబాద్ నవంబర్ 22 (సూర్య న్యూస్)నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ మున్నూరు కాపు కళ్యాణమండపంలో మున్నూరు కాపు సంఘం సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారునిజామాబాద్ పట్టణంలో మున్నూరు కాపులు నిజామాబాద్ ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ గెలవబోతోంది రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు యువతకు ఉరితాళ్లు మిగుల్చుతున్నాయి అని తెలిపారు. మైనా సలహాలు సూచనలు వుంటే చెప్పండి అవి కూడా చేస్తాం. రాబోయేది మీ ప్రభుత్వం.. మీరు ఎన్నుకాబోతున్న ప్రభుత్వం. మీరు మనస్ఫూర్తిగా నాకు మద్దతు మీరిస్తేనే మాకు పదవులు..వస్తాయి అందుకే మున్నూరు కాపులకు చేయూతలో ముందు వరుసలో ఉంటాను. వారి కుటుంబాలకు ఆదుకునే పథకాలు తీసుకువస్తాంఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులకు సమచిత స్థానం కల్పించింది రాబోయే రోజుల్లో మీ సమస్యలను నెరవేరుస్తామని హామీ ఇచ్చా రుఅదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు.

మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ నెలా మహిళలకు రూ. 2500 అందిస్తామని చెప్పారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. గృహ జ్యోతి ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు.తెలంగాణలో దొరలపాలనను సాగనంపి. ప్రజా తెలంగాణను ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు.

# సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించండి



బాన్సువాడ టౌన్, నవంబర్ 22(సూర్య మేజర్‌న్యూస్): సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు రవీంధర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ నాయకులు దుబాస్ రాములు అన్నారు. ఆయన బుధవారం బాన్సువాడలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల లోపు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఒకేసారి మాఫీ చేస్తుందని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు, హమాలీల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సిపిఐ కార్యకర్తలు, ప్రజాసంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నం సురేష్, విట్టల్, ప్రవీణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ రెడ్డి గెలుపు కోసం యువకుల పాదయాత్ర

భీమ్‌గల్ నవంబర్ 22 ( సూర్యన్యూస్ ):మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గెలుపు కోరుతూ పట్టణంలోని 5, 6 వార్డుల్లోని 164, 165 బూత్ లకు చెందిన సుమారు 200 మంది యువకులు లింబాద్రి గుట్ట కు పాదయాత్ర గా వెళ్లారు. పట్టణం లోని నందిగల్లీ మీదుగా ముచ్కూర్ చౌరస్తా, పురాణిపేట్ నుండి కొండపై వరకు పాద యాత్ర కొనసాగింది. దారి పొడవునా ప్రశాంత్ రెడ్డి జిందాబాద్, కారు గుర్తుకు ఓటు వేయాలి అనే నినాదాలు చేశారు. కొండపైకి చేరుకున్న యూత్ సభ్యులు మెట్ల మార్గం ద్వారా గర్భాలయం లో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహుని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కి స్వామి మూడో సారి విజయం అందించి ఆశీర్వదించాలని వేడుకున్నారు. పట్టణ, నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రశాంత్ రెడ్డి కి స్వామి దయతో గెలిపించుకునే బాధ్యత యువత తీసుకుంటుందని, అందుకొరకు మిగిలిన రోజులు యువత ఆధ్వర్యంలో శ్రమపడి ప్రచారం ముమ్మరం చేసి విజయం సాధిస్తామని యువకులు ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి చేసిన మంత్రి వేముల కు శ్రీ లక్ష్మీ నరసింహుని ఆశీస్సులతో పాటు ప్రజల అండదండలు ఉంటాయన్నారు. పాదయాత్ర లు 200 యువకులు పాల్గొన్నారు. స్వామి కళ్యాణం రోజున మంత్రి వేముల విజయం కోరుతూ చేసిన పాదయాత్ర ద్వారా విజయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నీలం రవి, మొండి ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల లోపు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆయన తెలిపారు. రైతు



రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఒకేసారి మాఫీ చేస్తుందని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కొరకు, హమాలీల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సిపిఐ కార్యకర్తలు, ప్రజాసంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నం సురేష్, విట్టల్, ప్రవీణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.